ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం। 26। మే। 2026

# తెలంగాణకు కూల్ కబుర్.. కాసేపట్లో ఆ జిల్లాల్లో వర్షం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** మండే ఎండలతో తల్లడిల్లిపోతున్న రాష్ట్ర ప్రజలకు వెదర్ న్యూస్ కూల్ కబర్ చెప్పింది. కాసేపట్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం అసిఫాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అదే విధంగా యాదాద్రి భువనగిరి, నల్గొండ, మేడ్చల్, యాచారం, సూర్యాపేటలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందన్నారు. ఇక.. హైదరాబాద్ లో దాదాపు పొడి వాతావరణం ఉంటుందని, రాత్రి సమయంలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక గత వారం రోజుల నుండి తెలంగాణలో ఎండలు మండిపోతున్న సంగతి తెలిసిందే. ఎండల కారణంగా ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దాదాపు అన్ని జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో వర్షం కురిస్తే వేడి నుండి ఉపశమనం కలిగే అవకాశం ఉంది.



బక్రీద్ వేళ 'ఫేక్ ఫోన్ పే' ముఠా కలకలం.. వ్యాపారులను హెచ్చరించిన సీపీ సజ్జనార్..! 2



కర్ణాటకలో పీక్స్‌కు చేరిన పొలిటికల్ క్లైమాక్స్.. అధిష్టానం ఫార్ములా, నిర్ణయంపై ఉత్కంఠ..! 2



మందుకొట్టి ఇంటికొచ్చిన భర్త.. చున్నీతో చంపేసిన భార్య! 3





ఆమె నలభై ఏండ్ల నలుగురు పిల్లల తల్లి.. పద్నాలుగేండ్ల పోరగాన్ని లవ్ చేసి... ఏం చేసిందంటే... 3





పటేల్ నగర్ కల్లు కంపౌండ్





పటేల్ నగర్ కంపౌండ్‌లో సీసా ఎత్తిన మందుబాబు

బాగ్ అంబర్‌పేట కల్లు కంపౌండ్





# 'కల్తీ కల్లు' కిక్కు..

## బడుగుల బతుకులు బిక్కు బిక్కు..!

- పొద్దుగాల్నే ఆరుకల్లా దుకాణ్లు ఓపెన్..
- సీసా యాభైకే.. రెండు తాగితే ఒక్కటి ఫ్రీ అంట..!
- కల్లు కాదిది కాటికి పంపే కెమికల్.
- "సచ్చిపోతే మాకేంది?.. పైసలొస్తే చాలంటున్న కంపౌండ్ల నిర్వహకులు!
- అంబర్‌పేటలో విచ్చల విడిగా కల్తీ కల్లు విక్రయాలు
- కళ్లు తెలేసినా.. కళ్లు మూసుకున్న కాచిగూడ ఎక్సైజ్ సార్లు !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 26:** అంబర్ పేటలోని కల్లు కంపౌండ్లు ఇప్పుడు మృత్యుకుహారంగా మారాయి. 'కళ్లు తేలేసినా.. కళ్లు మూసుకొని' కూర్చున్నారు ఎక్సైజ్ సార్లు. పేదోళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతూ, విచ్చల విడిగా కల్తీ కల్లు అమ్ముతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

పొద్దుగాల ఆరు గంటలు కాకముందే దుకాణాలు తెరిచి, బడుగు జీవుల రక్తాన్ని తాగుతున్న ఇక్కడి వ్యాపారులు చేస్తోన్న అక్రమ దందాపై ఇయ్యాల్టి స్పెషల్ సోరీ....

### రెండు తాగితే ఒకటి ఫ్రీ.. బంపర్ ఆఫర్ వెనుక బతుకులు ఆగం..!

కూలీనాలీ చేసుకునేటోళ్లను ఆకర్షించేందుకు ఇక్కడి కంపౌండ్ల నిర్వాహకులు వింత ఆఫర్లు పెడుతున్నారు. ఒక సీసా ధర కేవలం రూ.50 మాత్రమేనట. అంతటితో ఆగకుండా, 'రెండు తాగితే ఒక సీసా ఫ్రీ' అంటూ బంపర్ ఆఫర్లు వస్తున్నాయి. ఈ ఆఫర్ పటేల్ నగర్ కంపౌండ్ లో అందుబాటులో ఉంది. పొద్దున లేస్తే ఒళ్లు హూనమయ్యేలా కష్టపడే అమాయక కార్మికులు ఈ ఆఫర్లకు చిక్కి, ఒక్కసారి రుచి చూసి జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. తాగి ఊగాలె.. సచ్చి పోవాలె అన్నట్టుంది ఇక్కడి పరిస్థితి. దీనివల్ల ఎంతోమంది బడుగు జీవుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.



గోల్నాక కంపౌండ్‌లో పొద్దుగాలనే సీసా కల్లు తాగిన మత్తులో బడుగు జీవి

### "సచ్చిపోతే మాకేంది? మాకు పైసలొస్తే చాలు!"

బరితెగించిన అంబర్‌పేట, పటేల్ నగర్, గోల్నాక కంపౌండ్ల నిర్వాహకులు

పది లీటర్ల కల్లుకు..150 లీటర్ల నీళ్లు!


వీళ్లు అమ్ముతున్నది తాటి, ఈత చెట్ల నుంచి తీసిన స్వచ్ఛమైన కల్లు కాదు.. కాటికి పంపే ప్రమాదకరమైన రసాయనాలు..కేవలం 10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు ఏకంగా 150 లీటర్ల నీళ్లు కలుపుతున్నారు. ఇక ఆ నీళ్లకు మత్తు (కిక్కు) రావడానికి నిషేధిత కెమికల్స్ వాడుతున్నారు. ఆల్ప్రజోలం.డైజోఫాం, క్లోరో హైడ్రేట్ లాంటి డేంజరస్ మత్తు రసాయనాలను ఇష్టమొచ్చినట్టు కలిపి కల్తీ కల్లు తయారు చేస్తున్నారు. ఇది తాగినోళ్లకు కిక్కు ముక్కుకు తాడు తగిలించినట్టు గుంజుతోంది.

### నాడీ వ్యవస్థ ఖతం.. ప్రాణాలు గాల్లో కలవాల్సిందే..!

ఈ కల్తీ కల్లు తాగడం వల్ల మనుషుల నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. కళ్లు పోవడం, చూపు మందగించడం, మెదడు సరిగ్గా పనిచేయక పోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం,

కిడ్నీలు పాడవడం,జీర్ణకోశ సంబంధిత వ్యాధులు రావడంతో చివరకు ప్రాణాలు సైతం పోతున్న ఘటనలు ఎన్నో వెలుగుచూస్తున్నాయి. అయినా సరే, వ్యాపారుల్లో కించిత్ చలనం లేదు. అమాయకుల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారు.

### కల్తీ కల్లు విక్రయాలపై ప్రత్యేక నిఘా పెడతాం



"అంబర్‌పేట నిబంధనలకు విరుద్ధంగా ఉదయాన్నే దుకాణాలు తెరుస్తున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే ప్రత్యేక నిఘా పెట్టాం. కల్లులో రసాయనాలు కలుపుతున్నారనే అనుమానంతో కంపౌండ్ల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపిస్తాం. నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం .ఇక పోలీసులకు మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. నిబంధనలు ఉల్లంఘించి పొద్దుగాల 6 గంటలకే దుకాణాలు తెరిస్తే నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తాం.

**- పి.శ్రీధర్, కాచిగూడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్**

### కాచిగూడ ఎక్సైజ్ పోలీసులు ఏం చేస్తున్నారు?

ఈ దందా అంతా బహిరంగంగానే సాగుతున్నా.. కాచిగూడ ఎక్సైజ్ పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు. కల్తీ కల్లు వ్యాపారుల నుంచి అందుతున్న 'మామూళ్ల మత్తులో' జోగుతూ, అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం పొద్దుగాలంటే దుకాణాలు తెరవడానికి రూల్ ఉన్నా, తెల్లవారుజామున 6 గంటలకే దందా మొదలవుతున్నా పట్టించుకునే ఓపిక పోలీసులకు లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అంబర్‌పేటలోని పటేల్ నగర్, అంబర్ పేట మెయిన్ రోడ్డ, గోల్నాక కల్తీ కల్లు కంపౌండ్లపై ఉక్కుపాదం మోపాలని, పేదోళ్ల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



అంబర్‌పేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గౌతమ్ రావు, అజయ్ కుమార్ తదితరులు...

# బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి..

## గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలి...డాక్టర్ గౌతమ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 25:** అంబర్ పేట నియోజకవర్గం పరిధిలోని ప్రతి బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావు సూచించారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలన్నారు. మంగళ వారం బర్కత్ పురం పార్టీ కార్యాలయంలో అంబర్ పేట నియోజకవర్గం బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 12 సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రస్తుత ప్రచారం చేయాలని సూచించారు. జూన్ 21 నిర్వహించబోయే ప్రపంచ యోగ దినాన్ని ప్రజలతో మమేకమై నిర్వహించాలని యోగా గురువులను సన్మానించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్, నాయకులు చిట్టి శ్రీధర్, శ్రీకృష్ణ గౌడ్, కేసరి నర్సింగరావు యాదవ్, కన్నె రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్, ఎక్కాల కన్నా, మూల రవీందర్ గౌడ్, సూర్య ప్రకాష్, బల్విందర్, పి నాగరాజు చారి, సిహెచ్ నరేష్ గౌడ్, ప్రశాంత్ జోష్ తదితరులు పాల్గొన్నారు.

# 'రైతు సమస్యలపై ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్‌పై పిరికిపందల చర్య'

- తెలంగాణ ఉద్యమ నేత మల్లికార్జున్ యాదవ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట,మే 26:** ఇటీవల కాంగ్రెస్ మంత్రులు దొంగ ధర్నాలను నిరసిస్తూ రైతు సమస్యలను తీర్చాలని ప్రశ్నించిన ఆర్టీసీ కార్మికులపై చర్యలు తీసుకోవడం పిరికిపంద చర్య అని, తక్షణమే డ్రైవర్ ను విధుల్లోకి తీసుకోవాలని బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు.రైతులకు మక్కలకు సరైన ఎం ఎస్ పి ఇవ్వలేని ప్రభుత్వం, కళ్ళలలో వడ్లని కొనలేని నిస్సాయ ప్రభుత్వం, ప్రశ్నించిన సామాన్య ఆర్టీసీ కార్మికుల మీద చర్యలు తీసుకోవడం పిరికిపంద చర్య అని, ఆర్టీసీ కార్మికుల మీద తీసుకున్న చర్యలను వెంటనే ఎత్తివేయకపోతే ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎండగడతామని, ప్రజా పోరాటాలకి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందారని, వైఫల్యాలను ప్రశ్నిస్తే చర్యలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు.





గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకి రిక్షా తొక్కి నిరసన తెలుపుతున్న సీపీఎం మహేందర్

# అంతర్జాతీయంగా తగ్గుతున్నా.. దేశంలో పెంచుతున్నారు

## పెట్రోల్, డీజిల్ ధరలపై సీపీఎం వినూత్న నిరసన..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట,మే 26:** అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతోందని సీపీఎం పార్టీ నాయకుడు ఎం.మహేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు.యుద్ధాల పేరు సాకుగా చూపిస్తూ, ఇంధన శక్తులైన అదానీ, అంబానీల లాభాల కోసం పెట్రోల్, డీజిల్ ధరలను విచ్చలవిడిగా పెంచుతోందని ఆరోపించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం శ్రేణులు రోడ్డుపైకి వచ్చాయి. ముషీరాబాద్ నియోజక వర్గ పరిధిలోని గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా రిక్షలు తొక్కుతూ, నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై జీహెచ్ఎంసీ కమిషనర్‌తో

# రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 26:** భారత ఎన్నికల సంఘం తెలంగాణలో జరగబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ రోజు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ అధికారికంగా పాల్గొని, పార్టీ తరపున పలు కీలక సూచనలు చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడానికి బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీజేపీ సమర్థులైన బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరలోనే నియమిస్తామని ఆయన స్పష్టం చేశారు.



గ్రేటర్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఏడెల్లి అజయ్ కుమార్

# సీసీ రోడ్డు పనుల పరిశీలన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 26:** అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ గ్రీన్ ల్యాండ్ హోటల్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేస్తోన్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, హేమలత తదితరులు ఉన్నారు.



ప్రేమ్ నగర్ సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తోన్న మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

# ఆ డ్రైవర్‌ను ఉద్యోగం నుండి తొలగించలేదు: మంత్రి పొన్నం

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, మే 26:** ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల్లో నుండి తొలగించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతులకు సంబంధించిన ధాన్యం గురించి అడిగినందుకు బస్సు డ్రైవర్‌ను ఉద్యోగం నుండి తొలగించారనే ప్రచారం నిజం కాదని చెప్పారు. అతను నేరుగా ఆర్టీసీ ఉద్యోగి కాదని హైర్ బస్సుకు సంబంధించిన డ్రైవర్ అని అన్నారు. అయినప్పటికీ సదరు బస్సు యజమానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. అతనిని ఉద్యోగం నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించవద్దని ఆదేశించినట్టు తెలిపారు. ఈ చిన్న విషయాన్ని కొందరు రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు.





టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న తొలుపునూరి, నాగభూషణం తదితరులు....

# మహేష్ కుమార్‌ను కలిసిన తొలుపునూరి కృష్ణ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట,మే 26:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళ వారం ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొ లుపులూరి కృష్ణ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు నాగభూషణం మహేష్ కుమార్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
మంగళవారం । 26 । మే । 2026


# ఇరాన్‌పై అమెరికా దాడులు..

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులతో సాగి చివరికి నష్టాలతో ముగిశాయి. గడిచిన సెషన్‌లో అమెరికా–ఇరాన్ శాంతి చర్చల పురోగతితో దాదాపు వెయ్యి పాయింట్లకుపైగా లాభపడ్డ మార్కెట్లు.. ఇవాళ ఆ జోరును కొనసాగించలేకపోయాయి. దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలపై అమెరికా దళాలు మళ్లీ దాడులు ప్రారంభించాయన్న వార్తలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలలో మళ్లీ కనిపిస్తున్న కదలికలు మదుపరులలో ఆందోళనలను పెంచాయి. దీనికి తోడు ఇవాళ నెలవారీ డెరివేటివ్స్ ఆప్షన్స్ గడువు ముగిసే రోజు కావడంతో మార్కెట్లలో హెచ్చుతగ్గులు మరింత తీవ్రమయ్యాయి.



# దేశంలో జనాభా వృద్ధిపై కేంద్రం బిగ్ డెసిషన్..

### అమిత్ షా కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:**

దేశంలో మారుతున్న జనాభా సమీకరణాలు, వృద్ధి వల్ల ఉత్పన్నమవుతున్న సామాజిక, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న జనాభా మార్పులను సమగ్రంగా అధ్యయనం చేసి, తగిన సిఫార్సులు చేయడం కోసం రిటైర్డ్ జస్టిస్ నావలేకర్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లుగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇటీవలి కాలంలో దేశంలోని కొన్ని నిర్దిష్ట సరిహద్దు ప్రాంతాలు, రాష్ట్రాల్లో జనాభా సమతుల్యతలో వస్తున్న వ్యత్యాసాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



# భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా..

## కొనసాగుతున్న ఆధిపత్యం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, పశ్చిమ దేశాల ఆంక్షలు ఉన్నప్పటికీ, భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యా తన అగ్రస్థానాన్ని పదిలంగా కాపాడుకుంటోంది. 2024 నుంచి 2026 వరకు వెలువడిన గణాంకాల ప్రకారం, దేశం దిగుమతి చేసుకుంటున్న మొత్తం ముడి చమురులో మూడింట ఒక వంతుకు పైగా రష్యా నుంచే వస్తోంది.ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారుగా ఉన్న భారత్, తన అవసరాల్లో 80% పైగా విదేశీ సరఫరాలపైనే ఆధారపడి ఉంది. ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ డేటా ప్రకారం, 2024లో భారత్ రోజుకు సుమారు 4.8 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకోగా, అందులో 36.7% వాటాతో రష్యా (రోజుకు 1.7 మిలియన్ బ్యారెళ్లు) మొదటి స్థానంలో నిలిచింది. ఇరాక్ (1 మిలియన్ బ్యారెళ్లు), సౌదీ అరేబియా (6,22,000 బ్యారెళ్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



### పాకిస్థాన్‌కు ఊహించని సిట్యుయేషన్..

# ట్రంప్ ప్రతిపాదనకు 'నో'చెప్పిన పాక్..

**ఇయ్యాల్టిన్యూస్, వెబ్ డెస్క్, మే 26:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌ను ఒక పెద్ద సంకట స్థితిలోకి నెట్టారు. ఇరాన్‌తో అధికారిక శాంతి ఒప్పందం కుదరాలంటూ, దానికి లంకె పెడుతూ... అబ్రహం ఒప్పందంలో భాగస్వామి కావాలని, అలాగే ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించాలని పాకిస్థాన్‌ను ట్రంప్ డిమాండ్ చేశారు. దీంతోపాకిస్థాన్‌కు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఎదురైంది. ఒకవేళ ట్రంప్ మాటను కాదంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లవుతుంది. అలాగని ఒప్పుకుంటే తమ బద్ధశత్రువైన ఇజ్రాయెల్‌ను గుర్తించాల్సి వస్తుంది. అయితే పాకిస్థాన్ మొదటి మార్గాన్నే ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. తమ "ప్రాథమిక సిద్ధాంతాల" విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టం చేశారు.



# 90 శాతం పనులు ఎలా పూర్తయ్యాయి?'..

### బీఆర్ఎస్‌పై మంత్రి జూపల్లి కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 26:**

పాలమూరు.. రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కావాలంటే లక్ష కోట్ల రూపాయలు కావాలి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.80 లక్షల కోట్ల అంచనాలతో ప్రాజెక్టు పనులను ప్రారంభించి.. 28 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎక్కడి పనులు అక్కడే వదిలేసిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈనెల 30, 31వ తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్న నేపథ్యంలో మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్ , సంబంధిత శాఖ అధికారులతో కలిసి పాలమూరు.. రంగారెడ్డి, కల్వకుర్తి ఇరిగేషన్ పరిస్థితులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నార్లాపూర్ పీఆర్ఎల్ఐఎస్ పంపు వద్ద మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వం 80 వేల కోట్ల రూపాయల అంచనాలతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను ప్రారంభించింది. ఈ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు 28 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. మేము 90% పనులు పూర్తి చేసాము.. మిగిలిన పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు.



# కర్ణాటకలో పీక్స్‌కు చేరిన పొలిటికల్ క్లైమాక్స్..

### అధిష్టానం ఫార్ములా, నిర్ణయంపై ఉత్కంఠ..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** కర్ణాటక రాజకీయాల్లో గత కొన్ని నెలలుగా నడుస్తున్న పవర్ షేరింగ్ హైడ్రామా చివరకు క్లైమాక్స్‌కు చేరింది. ముఖ్యమంత్రి పదవిని పంచుకునే (పవర్ షేరింగ్) ఫార్ములా పై స్పష్టత కోసం కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు.. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ , రాష్ట్ర హోం మంత్రి జి. పరమేశ్వర తో కలిసి అత్యవసరంగా ఢిల్లీకి చేరుకున్నారు. దేశ రాజధానిలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో కూడిన కాంగ్రెస్ హైకమాండ్.. ఈ ఇద్దరు అగ్రనేతలతో విడివిడిగా, ఉమ్మడిగా సుదీర్ఘ చర్చలు జరిపినా కొలిక్కి రాలేదని తెలుస్తోంది..రాబోయే 2, 3 రోజుల్లోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుండగా.. డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు మాత్రం సీఎం పదవికే పట్టుబడుతున్నట్లు సమాచారం అందుతుంది.

# వెయ్యి కోట్ల రూపాల భూ కుంభకోణం..

### బట్టబయలు చేసిన హరీశ్‌రావు..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 26:**

నగర శివారులోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో 180 ఎకరాల భారీ భూ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇయాల ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పెద్దషాపూర్ పరిధిలో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అక్రమంగా కట్టబెట్టారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

ఈ వ్యవహారంలో స్థానిక రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నేతలకు సహకరించారని అన్నారు.అయితే, ఈ 180 ఎకరాల భూమిపై గతంలోనే సమగ్ర విచారణ జరిగిందని.. అది సర్కారు భూమేనని స్పష్టం చేస్తూ ఆర్డీవో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కానీ, ఆర్డీవో ఇచ్చిన ఆ అఫీషియల్ ఆర్డర్‌ను పూర్తిగా ధిక్కరిస్తూ.. స్థానిక ఎమ్మార్వో ఆ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ఆరోపించారు. రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉన్న ల్యాండ్‌ను, అది పట్టా భూమి అని చెప్పడానికి ఒక తహసీల్దార్‌కు ఎక్కడి నుంచి అధికారాలు వచ్చాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే ఇలా కుంభకోణాలకు తెరలేపడంపై సమగ్ర



విచారణ జరిపించాలని, బాధ్యులైన తహసీల్దార్‌తో పాటు దీని వెనుక ఉన్న లబ్ధిదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




# బక్రీద్ వేళ 'ఫేక్ ఫోన్ పే' ముఠా కలకలం..

### వ్యాపారులను హెచ్చరించిన సీపీ సజ్జనార్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 26:**

బక్రీద్ పండుగ వేళ నగరంలోని వ్యాపారులకు సీపీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో గొర్రెలు, మేకల సంతలు కొనుగోలుదారులు, వ్యాపారులతో సందడిగా మారాయి. అయితే, దీనిని అదనుగా తీసుకుని కొందరు కేటుగాళ్లు డిజిటల్ చెల్లింపుల పేరిట అమాయక వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు తెగబడుతున్నారని ఎక్స్ వేదికగా సీపీ సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా 'ఫేక్ ఫోన్ పే' వంటి నకిలీ మొబైల్ అప్లికేషన్లను సృష్టించి, నగదు చెల్లించినట్లుగా స్క్రీన్‌పై నకిలీ రశీదులను చూపిస్తూ వ్యాపారులను నమ్మిస్తున్నారు. సంతలో ఉండే విపరీతమైన హడావుడిని ఆసరాగా చేసుకుని, తమ బ్యాంకు ఖాతాల్లోకి నిజంగానే నగదు జమ అయిందో లేదో సరిచూసుకొని వ్యాపారులకు ఈ కేటుగాళ్లు టోకరా వేస్తున్నట్లు తెలిపారు.



# సౌదీకి చేరుకుంటున్న ముస్లింలు.. మొదలైన పవిత్ర హజ్ యాత్ర


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్ర నేటి నుంచి సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో ప్రారంభమైంది. ఇస్లాం మతంలోని ఐదు ముఖ్యమైన విధుల్లో హజ్ యాత్ర ఒకటి. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు ఈ పవిత్ర యాత్రలో పాల్గొంటారు. ఈ ఏడాది కూడా యాత్రలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో మక్కాకు చేరుకున్నారు. యాత్రలో భాగంగా తొలిరోజున మక్కాలోని ప్రసిద్ధ గ్రాండ్ మాస్క్‌లో వేలాది మంది యాత్రికులు పవిత్ర కాబా చుట్టూ ప్రదక్షిణలు చేశారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌదీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం..

### రియల్ ఎస్టేట్ కుదేలైంది: రాంచందర్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 26:**

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఎంఐఎం ఒత్తిడికి లొంగి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని దుయ్యబట్టారు. నగరంలో డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే క్లారిటీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని, నగర ప్రజలు కాదని విమర్శించారు. భాగ్యనగరంలో తాగునీటి ఎద్దడి, కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చిన్న వాన పడితేనే నగరం మునిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## మందుకొట్టి ఇంటికొచ్చిన భర్త.. చున్నీతో చంపేసిన భార్య!



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 26:** నిత్యం మద్యం సేవించి వేదిస్తున్న భర్తను భరించలేక ఓ ఇల్లాలు మెడకు చున్నీ బిగించి హత్య చేసింది. అనంతరం దానిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు విఫలయత్నం చేసింది. పోలీసుల ఎంట్రీతో అసలు సంగతి బయటపడటంతో అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ దారుణ ఘటన విశాఖపట్నంలోని తగరపువలస పరిధి వలందపేట గ్రామంలో చోటు చేసుకుంది. తగరపువలస పరిధి వలందపేట గ్రామంలో తాపీమేస్త్రి బోర సూరిబాబు అలియాస్ తాత (28)కి శ్రీకాకుళం జిల్లాకు చెందిన నాగమణి (26)తో ఎనిమిదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి పెళ్లయి ఎనిమిదేళ్లవుతున్నా సంతానం కలగలేదు. నాగమణి స్థానికంగా ఉన్న ఓ న్యూడిల్స్ దుకాణంలో పని చేస్తుండగా.. సూరిబాబు తాపీ పని చేసేవాడు. అయితే సూరిబాబుకు భార్యపై అనుమానం ఉండేది. దీంతో రోజూ తాగేసి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో మరోమారు సూరిబాబు తాగిరావడంతో నాగమణి అతడితో గొడవపడింది. ఈ క్రమంలో తీవ్ర కోపోద్రిక్తురాలైన ఆమె చున్నీతో భర్త గొంతు బిగించి హత్య చేసింది. అనంతరం భర్త మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది.






## స్విమ్మింగ్ పూల్‌లో రుక్మిణి వసంత్..

### బికినీ ఫోటోలు వైరల్.


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** ఎప్పుడూ ట్రెడిషనల్ డ్రెస్‌లలో కనిపించే రుక్మిణి వసంత్, ఇప్పుడు స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న ఫొటోలు చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. రుక్మిణి బికినీ ఫోటోలు అందరిని ఆశ్చర్యపరుస్తున్నాయి.

## సినిమాలకు దూరంగా ఉన్నా... అభిమానులను ఫిదా చేస్తోన్న నమిత

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** నమిత తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా మంచి క్రేజ్ పొందింది. మంచి విజయవంతమైన సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా అప్పుడప్పుడు ఇలా ప్రేక్షకులను ఫిదా చేస్తోంది.



## నల్లడి డ్రెస్‌లో బోల్డ్‌గా... యుక్తి థరేజా



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** సొగసైన నల్లటి దుస్తులలో, బోల్డ్‌గా గ్లామరస్‌గా యుక్తి థరేజా మంత్రముగ్ధులను చేస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో వదిలిన పిక్స్ కు యూత్ ఫిదా అవుతోంది..

## కోమాలో తల్లిదండ్రులు.. అన్నకు తలకొరివి పెట్టిన చెల్లెలు.. హృదయవిదారక ఘటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఓ విషాదకర ఘటన అందరినీ కంటతడి పెట్టించింది. రోడ్డు ప్రమాదంలో కుమారుడు మరణించగా, తల్లిదండ్రులు కోమాలోకి వెళ్లారు. దీంతో దిక్కుతోచని స్థితిలో వారి కుమార్తె, తన అన్నకు అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. ఈ హృదయ విదారక ఘటన బూర్గంపహాడ్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కరకగూడెం మండలానికి చెందిన ఆడెపు సతీశ్, స్వప్న దంపతులకు కొడుకు మనోహర్ (19), కూతురు మాధురి ఉన్నారు. గతంలో జరిగిన ప్రమాదంలో తలకు గాయమైన సతీశ్, వైద్య పరీక్షల కోసం భార్య, కొడుకుతో కలిసి ఆటోలో భద్రాచలం బయల్దేరారు. బూర్గంపహాడ్ మండలం కోయగూడెం వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మనోహర్ చికిత్స పొందుతూ మరణించగా.. సతీశ్, స్వప్న తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లారు. దీంతో చెల్లెలు మాధురి, తల్లిదండ్రులు కోలుకుని వస్తారనే ఆశతో అన్న మృత దేహాన్ని రెండు రోజులపాటు ఫ్రీజర్‌లో ఉంచి ఎదురుచూసింది. సోమవారానికి కూడా వారి పరిస్థితిలో మార్పు రాకపోవడంతో బంధువులు, గ్రామస్థుల సహాయంతో కన్నీటి నడుమ తన అన్న మనోహర్‌కు అంత్యక్రియలు పూర్తి చేసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.



## నాకోసమే డిజైన్ చేశారేమో అంటూ!

## చీరకట్టులో సీత అందాలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** చీరకట్టులో సీత అందాలు.. నాకోసమే డిజైన్ చేశారేమో అంటూ మృలాల్ ఠాకూర్ తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన చీర కట్టుకొని వయ్యారంగా ఫోటోలకు ఫోజులిచ్చింది.




## ఆమె నలబై ఏండ్ల నలుగురు పిల్లల తల్లి.. పద్నాలుగేండ్ల పోరగాన్ని లవ్ చేసి... ఏం చేసిందంటే...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 26:** ఇన్‌స్టాగ్రామ్ రీల్స్.. చాలా మందికి కాలక్షేపంగా మారింది. కానీ, అదే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ యూపీలో ఒక విచిత్రమైన ఉదంతానికి దారితీశాయి. లైక్‌లు కొట్టుకోవడంతో మొదలైన పరిచయం.. చివరకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కేలా చేసింది. 40 ఏళ్ల నలుగురు పిల్లల తల్లి, ఓ 14 ఏళ్ల మైనర్ బాలుడి ప్రేమకథ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మహారాజ్‌గంజ్ జిల్లాలోని నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వింత ఘటన వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గోరఖ్‌పూర్‌కు చెందిన 40 ఏళ్ల ఓ మహిళకి, చెన్నైలో తన తండ్రితో కలిసి ఉంటున్న 14 ఏళ్ల బాలుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఒకరి రీల్స్‌ను ఒకరు లైక్ చేసుకుంటూ,




కామెంట్లు పెట్టుకుంటూ మొదలైన ఈ సోషల్ మీడియా స్నేహం కాస్తా, కాలక్రమేణా ప్రేమగా మారింది. ఆ బాలుడు తన పెద్ద కొడుకు కంటే ఐదేళ్లు చిన్నవాడనే విషయాన్ని సైతం ఆమె పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే ఆ మైనర్ బాలుడు తనను పెళ్లి చేసుకున్నాడని, కానీ ఇప్పుడు తనతో కలిసి ఉండటానికి నిరాకరిస్తూ మొహం చాటేస్తున్నాడంటూ సదరు మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విచిత్రమైన ఫిర్యాదుతో పోలీసులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వయసులో ఇంత వ్యత్యాసం ఉండటం, పైగా బాలుడు మైనర్ కావడంతో ఈ విషయం కాస్తా చుట్టుపక్కల ప్రాంతాల్లో దావానలంలా వ్యాపించి, స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. అయితే, ఈ వ్యవహారంలో పోలీసులు ఎలాంటి అధికారిక క్రిమినల్ కేసు నమోదు చేయలేదు. దానికి బదులుగా ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. పరస్పర అవగాహనతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు.



## ఫిఫా ప్రపంచ కప్ వేడుకల్లో .. మెరవనున్న నోరా ఫతేహి.!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** బాలీవుడ్ క్రేజీ బ్యూటీ నోరా ఫతేహికి గొప్ప ఛాన్స్ వచ్చింది. 2026 ఫీఫా ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఈ బ్యూటీ మెరవనుంది. తన డ్యాన్స్‌తో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడానికి ఈ అందాల తార రెడీ వుతుంది. కాగా, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

## మరోటి కావాలంటున్న పెద్ది ఫ్యాన్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 26:** పెద్ది సినిమా కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. డైరెక్టర్ బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై మొదటి నుంచీ



భారీ హైప్ నెలకొంది. పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్.. ఇలా రిలీజైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ ను తెచ్చుకుంది. ముఖ్యంగా రామ్ చరణ్ రఫ్ అండ్ మాస్ లుక్ అభిమానులను బాగా ఆకట్టుకుంది. అయితే తాజాగా రిలీజైన ట్రైలర్ విషయంలో మాత్రం మిక్స్డ్ రెస్పాన్స్ కనిపించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.